మూడోవిడత ప్రచారానికి తెర

-ఇబ్రహీంపట్నం, కందుకూరు డివిజన్‌లో రేపు పోలింగ్

రంగారెడ్డిఅర్బన్, డిసెంబరు 15, ప్రభాతవార్త: జిల్లాలోని చివరి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారానికి సోమవారం సాయంత్రంతో తెర పడింది. జిల్లా వ్యాప్తంగా 173 సర్పంచ్, 1590 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలకు ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్న చివరి రోజు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డినారాయణరెడ్డి గ్రామలలో ప్రచారం నిర్వహించారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు మేజర్ పంచాయతీలు, మండల కేంద్రాలు, ఇతర ప్రాంతాలపై దృష్టి కేంద్రీకరించారు. జిల్లాలోని వైన్ షాపులు మూత పడ్డాయి. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలంలో రాజకీయం రంజుకు చేరింది. ఎన్నికలకు గడువు సమీపిస్తుండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునుందుకు గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రలోభాలకు దిగుతున్నారు. యథేచ్ఛగా మద్యంతో పాటు డబ్బు పంపిణీతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు.

చిన్న గ్రామాల్లోనూ భారీగానే..

చివరి విడత ఎన్నికలకు గడువు సమీపిస్తున్న కొద్ది అభ్యర్థుల్లో టెన్షన్ పెరుగుతోంది. వెయ్యి లోపు ఓటర్లు ఉన్న చిన్న గ్రామ పంచాయతీలల్లో సుద్దపల్లి, అంతంపేట, కాశగూడెం,గుడితాండ, పల్గుతాండ, జర్పులతాండ పంచాయితీలలో రూ.15 లక్షల వరకు ఖర్చు పెట్టేందుకు పలువురు అభ్యర్థులు వెనకాడడం లేదు. గ్రామాల్లోని వార్డుల వారీగా లెక్కలు వేసి డబ్బులు కేటాయింపులు చేస్తున్నారు. ఒక్కో వార్డుకు రూ.లక్ష, ఒక్కో కుల సంఘానికి రూ.2 లక్షల వరకు ముట్టజెప్పుతున్నారు. కుల సంఘాల పెద్దల వద్ద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ఉంచుతూ గంపగుత్తగా ఓట్లను పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. మహిళా ఓటర్లపై అభ్యర్థులు ప్రత్యేకంగా దృష్టి సారి స్తున్నారు. మహిళాకు ఉన్న సమస్యల పరిష్కా రంపై హామీలు గుప్పిస్తున్నారు. పెద్ద సంఖ్యలో మహిళల ఓట్లు పొందేందుకు రూ.లక్షలలో ముట్ట జెప్పుతూ ప్రలోభాలను సాగిస్తున్నారని తెలు స్తోంది.

ప్రచారంలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

10 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం..

జిల్లాలో చివరి విడతలో 173 సర్పంచ్,1590 వార్డు సభ్యుల స్థానాలకు ఉన్నాయి.ఇందులో 10 సర్పంచ్, 142వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 163 సర్పంచ్, 1448వార్డు సభ్యుల స్థానాలకు 559 మంది సర్పంచ్ అభ్యర్థులు,4091 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు పోటీ పడుతున్నారు.ఈనెల 17వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. జిల్లాలో చివరి విడతలో మాడ్గుల మండలంలోని పల్లెతాండ, కొర్రతాండ, సంద్రలగడ్డతాండ, కందుకూరు మండలంలో దసర్లపల్లి తాండ, మహేశ్వరం మండలంలో ఉప్పగూడ్డతాండ, మంచాల మండ లంలో కొర్రవాని తాండ ఏకగ్రీవ మయ్యారు. ఎన్నికలకు మరొక్క రోజే గడువు ఉండటంతో అభ్యర్థులు ఓట్లు రాబట్టుకునేందుకు మద్యం, డబ్బులు పంపిణీ పనిలో నిమగ్న మయ్యారు. మాడ్గుల మండలం లోని నర్సంపల్లి గ్రామ పంచాయితీ కోర్టు అదేశాలతో వాయిదా పడింది.

పోలింగ్ సమన్వయంతో నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆదేశం

వికారాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఈ నెల 17 వ తేదీన నిర్వహించే మూడవ విడత పోలింగ్ సమన్వయంతో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్. అన్నారు. మూడవ విడత ఎన్నికలు జరిగే పరిగి మండలం, కుల్కచర్ల, పూడూర్, చౌడాపూర్, దోమ, మండలాల్లో చేయాల్సిన ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి, మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్‌లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మీటింగ్ ద్వారా రివ్యూ చేసి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్, కౌంటింగ్ మొదలగు అంశాల మీద దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో మెటీరియల్ పంపిణి ప్రణాళిక ప్రకారం సరిగ్గా జరగాలన్నారు. పిఎస్ వారీగా మెటీరియల్ నెంబర్ ప్రకారం ఉండాలని, పోలింగ్ అధికారులకు నాణ్యమైన ఆహారం, తదితర సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ వేగవంతం అయ్యేందుకు సరిపడే సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయమే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని, పోలింగ్ స్టేషన్ వారీగా మెటీరియల్ చెక్ చేసుకొని తీసుకోవాలని, మధ్యాహ్నం భోజనం అనంతరం పోలింగ్ స్టేషన్ లకు చేరుకోవాలన్నారు. పోలింగ్ రోజే ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్, కౌంటింగ్‌కి సంబందించిన రిపోర్ట్‌లన్ని నిర్దేశిత సమయంలో ఫార్మాట్ లకు తగ్గట్టుగా టి పోల్‌లో సబ్మిట్ చేయాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

ఎట్టి పరిస్థితిలో రీ కౌంటింగ్ చేయరాదని, సరియైన పద్ధతి లో కౌంటింగ్ జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నోడల్ అధికారులు, ఆర్డీ ఓ, తహసీల్దార్ లు, ఎంపీడీఓలు, పోలీస్ అధికారులు, మండల స్పెషల్ అధికారులు,జోనల్ ఆఫీసర్ లు, ఆర్వోలు, పిఓలు, ఓపిఓలు, మైక్రో అబ్సర్వర్ లు, వివిధ శాఖలకి చెందిన అధికారులు సమన్వయముగా పని చేసి మూడవ విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఓ శ్రీనివాస్, డీఆర్ఓ మంగీ లాల్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం పైలట్ ప్రాజెక్టు

వచ్చే విద్యాసంవత్సరానికి వంద మంది విద్యార్థులతో ప్రారంభం

శామీర్‌పేట, డిసెంబరు 15, ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం వచ్చె విద్యా సంవత్సరానికి వంద మంది విద్యార్థులో పైలట్ ప్రాజెక్టును జైన్ హెరిటేజ్ స్కూల్‌లో ప్రారంభిస్తున్నట్లు అలెన్ హైదరాబాద్ హెడ్ సౌరబ్ తివారి, జెజిఐ విద్యాసంస్థల సిఇఓ డాక్టర్ చంద్రశేఖర్ డిపిలు తెలిపారు. విద్యార్థులపై వత్తిడి లేకుండ దీర్ఘకాలిక విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్‌లో ఉన్న జైన్‌హెరిటేజ్ స్కూల్‌లో జెజిఐ విద్యా సంస్థల సిఇఓ డాక్టర్ చంద్రశేఖర్ డిపి, అలెన్ హైదరాబాద్ హెడ్ సౌరబ్ తివారిలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అలెన్ హైదరాబాద్ గ్రూప్-జైన్ విద్యా సంస్థలు పైలట్ ప్రాజెక్టు నిర్వాహణకు ఒప్పందం చేసుకున్నాయి. ఈ సందర్భంగ వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ విద్యతో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అవసరం లేకుండ జైన్ విద్యా సంస్థ, అలెన్ హైదరాబాద్ గ్రూప్‌తో ఒప్పందం చేసుకోవటం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు హాస్టల్ వసతితో పాటు

మిగతా 3లో

కాంగ్రెస్‌లో కల్లోలం

ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేసిన కటౌట్ నుంచి సుధాకర్‌రెడ్డి ఫోటోను చించివేసిన కాంగ్రెస్ శ్రేణులు

-కటౌట్ నుంచి సుధాకర్‌రెడ్డి ఫొటో ఔట్..

-వికారాబాద్ కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు

-డిసిసి పదవి దక్కలేదని పార్టీ వ్యతిరేకిగా మారాడని కాంగ్రెస్ శ్రేణుల మండిపాటు

-చోద్యం చూస్తున్న అధిష్టానవర్గం

వికారాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీలో కల్లోలం చోటుచేసుకుంది. ఒక్కసారిగా వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. అసెంబ్లీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. పార్టీకి చెందిన ఓ ముఖ్య నాయకుడు పార్టీ వ్యతిరేకంగా పాల్పడుతున్నాడంటూ కొందరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ నాయకుడు ఫోటోలు ఉన్న ఫ్లెక్సీల ను చించి పారేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న కటౌట్, పట్టణంలోని ప్రధాన కూడళ్ళ వద్ద ఉన్న కటౌట్ల ను సైతం చించి పారేయడంతో ఒక్కసారిగా వికారాబాద్ కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎటు పోతుందో అంటూ స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే..వికారాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అను చరులు సోమవారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా చేరుకున్నారు. క్యాంపు కార్యాలయం ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన పెద్ద కటౌట్‌లో, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి ఫోటో ను చించి పారేశారు. అదేవిధంగా తాండూరు-హైదరాబాద్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కటౌట్ లలో సుధాకర్ రెడ్డి ఫోటో ను తొలగించి చించి పారేశారు. అంతటితో ఆగకుండా సుధాకర్ రెడ్డి డౌన్ డౌన్..అంటూ నినాదాలు చేశారు. ఈ విషయమై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిగా మారాడని ఆరోపించారు. ఈమధ్య జరిగిన డిసిసి నామినేటెడ్ పదవి ఎన్నికలో తనకు పదవి దక్కలేదనే అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీపై, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పై వ్యతిరేకిగా మారాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇందులో భాగంగానే తనపై కూడా కక్ష సాధింపుగా పార్టీ వ్యతిరేకిగా వ్యవహరించాడని తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న కటౌట్‌లో సుధాకర్‌రెడ్డి ఫొటోను తొలగించిన కాంగ్రెస్ శ్రేణులు

డిసిసి అధ్యక్ష పదవి ఎన్నిక సమయంలో తాను కూడా డిసిసి పదవి ఇవ్వాలని అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నానని, ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన తల్లి మదనపల్లి గ్రామం నుంచి పోటీ చేస్తే, ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడికి సుధాకర్‌రెడ్డి మద్దతు ఇచ్చి తన తల్లి ని ఓడించే ప్రయత్నం చేశాడని ఆయన ఆరోపించారు. సుధాకర్ రెడ్డికి డిసిసి పదవి దక్కలేదని, కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ శ్రేణులపై కక్ష కట్టి పార్టీ వ్యతిరేక ప నులు చేస్తున్నారని మండిపడ్డారు. సుధాకర్‌రెడ్డిపై అధిష్టానం చర్య తీసుకునేలా స్పీకర్ ప్రసాద్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రజావాణిలో 107ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు అందించే పిర్యాదులు, వినతులను అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలన్నారు. వినతులను చేపట్టిన చర్యలపై ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే వాటిని క్లియర్ చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రజావాణి ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తదితరులు

కలెక్టరేట్ వద్ద నిరహారదీక్షలో పాల్గొన్న ఆశావర్కర్లు

వేధింపులు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం

ఆశావర్కర్ల హెచ్చరిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఆశవర్కర్లకు పని భారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు రిలే నిరహారదీక్ష చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్ష..ధర్నా చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు ఉన్నికృష్ణన్‌లు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న ఆశవర్కర్లను ఆన్‌లైన్ పేరుమీద దుర్భాషలాడుతూ మానసికంగ వేధిస్తున్నారని, అధికారులు ఈ చర్యలు ఆపకపోతే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై డిఎంఅండ్‌హెచ్‌ఓ దృష్టికి కూడ తీసుకవెళ్లినట్లు తెలిపారు. అయినా సమస్యలు పరిష్కారం కావటం లేదని, దీంతో కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరహారదీక్ష చేయాలని, ఈ నెల 22న సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా చేయాలని యూనియన్ నిర్ణయించినట్లు తెలిపారు. అధికారులు మహిళలు అని కూడ చూడకుండ వేధిస్తే సిఐటియు చూసి ఊరుకోదని సంయమనం పాటిస్తున్నట్లు అవసరమైతే పోరాటాలు కూడ చేస్తామని హెచ్చరించారు. ఆన్‌లైన్ పనిమీద ఫోను, నెట్ రీచార్జి, శిక్షణ ఇవ్వకుండ పనిచేయమంటే ఎలా అని వారు ప్రశ్నించారు. బాలానగర్ మెడికల్ ఆఫీసర్ ఆశలకు 7మందికి జీతాలు ఇవ్వటం లేదని, వెట్టిచాకిరి చేయిస్తున్నారని వెంటనే ఇవ్వాలని లేకుంటే ఆందోళన చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లకు వేతనాలు ఇస్తుందని, దీన్ని మెడికల్ ఆఫీసర్లు ఆపటం ఏమిటని ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి కల్యాణి, జిల్లా కోశాధికారి రాధా, నాయకులు లతా, జయప్రద, కవిత, తదితరులు పాల్గొన్నారు.

పడిలేచిన కెరటం

రెండు దశాబ్దాల సర్పంచ్ కల సాకారం

నర్సప్పగూడలో సర్పంచ్ పదవిపై కోడిచెర్ల కుటుంబం గురి

గ్రామాభివృద్ధిలోనూ భాగస్వామ్యం

మూడుసార్లుగా పోటీ

ప్రతిసారీ స్వల్ప తేడాతో పరాజయం

తాజాగా 34 ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగరేసిన రాజేశ్వరి

నందిగామ, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఆ కుటుంబానికి సర్పంచ్ పీఠం తీరని కోరిక అవుతోంది. పంచాయతీ ఎన్నికలప్పుడు ప్రతిసారీ పోటీ చేస్తున్నా తృటిలో విజయలక్ష్మి దూరమవుతోంది. ఈ ఎన్నికలలో ఆ పరిస్థితి పునరావృతం కాకూడదనుకున్నారు. పట్టుదలతో కృషి చేసి కల సాకారం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్, సామాజిక వేత్త కోడిచెర్ల శ్రీనివాస్ తండ్రికి పంచాయతీ సర్పంచ్‌గా సేవచేయాలని ప్రగాఢ మక్కువ ఉండేది. అందుకోసం గతంలో జరిగిన ఎన్నికలలో పోటీ చేశారు. ప్రత్యర్థి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. అయినా నిరాశ చెందలేదు. ఐదేళ్ల తర్వాత వచ్చిన ఎన్నికలలోనూ మరోసారి పోటీ చేశారు. అప్పుడూ ఆయనకు నిరాశే మిగిలింది. తన తండ్రి ఆశయం నెరవేర్చటం కోసం అడ్వకేట్ శ్రీనివాస్ ఆ తర్వాత జరిగిన పంచాయతీ ఎన్నికలలో తాను బరిలో నిలబడ్డారు. ఆయనకూ పరాజయమే ఎదురైంది. అయినా పట్టువదలని విక్రమార్కుడిలా గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యమవుతూనే ఉన్నారు. మంచి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆధ్యాత్మిక చింతనకు మార్గం వేశారు. గ్రామస్తులతో కలిసి గుడి నిర్మాణంలోనూ చేయూత నిచ్చారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో మరోసారి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. అయితే నర్సప్పగూడ పంచాయతీ మహిళలకు రిజర్వు అయింది. ఎలాగైనా పంచాయతీ అధికార పగ్గాలు చేపట్టాలన్న తన తండ్రి ఆకాంక్షను నెరవేర్చటం కోసం తన భార్య రాజేశ్వరిని పోటీకి దింపారు. విద్యావంతులైన యువకులను కూడగట్టుకొని ఓటర్ల దీవెన కోసం విస్తృత ప్రచారం చేశారు. ఆయన ప్రయత్నం ఫలించింది. ఓటమితో నిరాశ చెందకుండా నప్రజాసేవ కోసం పరితపిస్తున్న ఆ కుంటుబం పట్ల స్థానికులు సానుభూతి చూపించారు. రాజేశ్వరికి 34 ఓట్ల మెజార్టీతో పట్టం గట్టారు. తన మామ దక్కించుకోవాలనుకున్న సర్పంచ్ సీటు కోడలు దక్కించుకోవడంపై సర్వత్ర చర్చనీయాంశమైంది. నర్సప్పగూడ సర్పంచ్‌గా రాజేశ్వరి శ్రీనివాస్ గెలుపును హర్షిస్తూ ప్రముఖ సైంటిస్ట్ సంఘీగూడ డాక్టర్ మర్పల్లి నర్సింలు సర్పంచ్ దంపతులను సన్మానించారు.

నర్సప్పగూడలో సర్పంచ్ దంపతులను సన్మానిస్తున్న నరసింహులు

పంచాయతీ పోరులో కింగ్ మేకర్

ఫలించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి వ్యూహం

12 సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకున్న గులాబీ దళం

నందిగామ, డిసెంబరు 15, ప్రభాతవార్త : నందిగామ మండలంలో ఒకవైపు గ్రూపు రాజకీయాలు బగ్గుమంటున్న గులాబీ పార్టీ పట్టు బిగిస్తుంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 12 మంది సర్పంచులుగా గెలిచి బిఆర్ఎస్ నాయకులు తమ సత్తా చాటుకున్నారు. మండలంలో మొన్నా 11న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సర్పంచ్‌గా పోటీ చేసిన అభ్యర్థుల హవా కొనసాగింది. మండలంలో మామిడిపల్లి, శ్రీనివాసులు గూడ, ఈదులపల్లి, మోతుకులగూడ, మొదల్లగూడ, వీర్లపల్లి, వెంకమ్మ గూడ, బండోనిగూడ, రంగాపూర్, మేక గూడ, అంతిరెడ్డిగూడ, నరసప్పగూడ లలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు గెలుపొందారు.. ఎమ్మెల్యే సొంత ఊరు, కాంగ్రెస్ కు కంచుకోట గా పేరున్న వీర్లపల్లి లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి గట్టి పోటీ ఇచ్చి గెలిచి కింగ్ మేకర్ గా చరిత్ర సృష్టించారు. ఎన్నికల రోజున మజీద్ మామిడిపల్లిలో తమ సర్పంచ్ అభ్యర్థులపై, కార్యకర్తలపై పోలీసులు లాటి జులిపించారని స్థానిక పోలీసు అధికారిపై పరుష పదజాలంతో ఉద్వేగ పూరిత వ్యాఖ్యలతో విరుచుకోపడ్డారు. ఒక దశలో ఎమ్మెల్యేను,మాజీ ఎమ్మెల్యే వారి కుమారులపై కస్సు బుస్సు మన్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి రెచ్చగొట్టే దూకుడు వ్యాఖ్యలు నియోజకవర్గంలో వైరల్ అయ్యాయి.

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

జిహెచ్ఎంసి డీలిమిటేషన్‌పై అభ్యంతరాల వెల్లువ

ప్రధాన కార్యాలయానికి క్యూకట్టిన వివిధ పార్టీల నేతలు

అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలని వినతులు

మేయర్, కమిషనర్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

కమిషనర్‌ను కలిసి అభ్యంతరాలు తెలిపిన బిఆర్ఎస్

హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో వార్డుల డీలిమిటేషన్ పై ప్రజలు, రాజకీయ పార్టీల నుంచి భారీ ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గత వారం రోజులుగా దాదాసే 2వేల అభ్యంతరాలు వచ్చినట్లు తెలుస్తుంది. జీహెచ్ఎంసీ పరిధిలో వార్డులు పెంచుతూ ప్రాథమిక నోటిఫికేషన్ రిలీజ్ అయిన తర్వాత ఈ అభ్యంతరాలను స్వీకరిస్తున్నారు. అయితే డీలిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా జరిగిందని, జనాభా ప్రమాణాలు, భౌగోళిక సౌలభ్యం, కమ్యూనిటీ సరిహద్దులను పరిగణలోకి తీసుకోలేదని దీని వల్ల కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందని వివిధ పార్టీల నేతలు ఫిర్యాదు చేస్తున్నారు. వార్డుల విభజన ఇష్టానుసారంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో మంగళవారం జరిగే ప్రత్యేక కౌన్సిల్ సమావేశంపై ఉత్కంఠ నెలకొంది.వార్డుల విభజనపై అధికారులను నిలదీసేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే జిహెచ్ఎంసి అధికారులు ఇప్పటి వరకు వచ్చిన అభ్యంతరాలను పరిశీలిస్తున్నామని, తుది నిర్ణయం తీసుకునేముందు వాటిని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తామని తెలుపుతున్నారు. అలాగే వార్డుల విభజనపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ సోమవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు కార్పొరేటర్లతో మేయర్ గద్వాల విజయలక్ష్మి సమావేశం అయ్యారు. వార్డుల పునర్విభజన శాస్త్రీయంగా చేయాలంటూ వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యా ఖ్యలు చేశారు. వార్డుల విభజనపై తమకు కన్ఫ్యూజన్ ఉందని డీలిమిటేషన్‌పై అభ్యంతరం తెలపడానికి కమిషనర్‌ను కలిశామని వెల్లడించారు. కనీసం తమకు సమాచారం లేకుండానే, ఎమ్మెల్యేల అభిప్రాయం లేకుండానే డీ లిమిటేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విభజనపై కార్పొరేటర్లలో ఆవేదన ఉందని తమ అభ్యంతరాలు మేయర్, కమిషనర్‌కి లిఖిత పూర్వకంగా ఇచ్చామని వివరించారు. అలాగే మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలు జీహెచ్ఎంసీ కమిషనర్‌కి వినతిపత్రం ఇచ్చారు. డివిజన్ల పునర్విభజనలోని తప్పిదాలను సరిచేయాలని ఆ పార్టీ నేతలు విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా ఉందని డివిజన్ల పునర్విభజనలో తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పని దీనిపై ప్రభుత్వం పునారాలోచించాలని కోరారు.

పేర్లు, హద్దులపైనే ఎక్కువ ఫిర్యాదులు...

ఇటీవల నగర శివారు 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేసిన సర్కార్..వార్డుల సంఖ్యను 150 నుంచి 300కు పెంచింది. అందులో ముఖ్యంగా వార్డుల పేర్లపేనే ఫిర్యాదులు అందుతున్నాయి. తాజాగా కవాడిగూడలో ఉన్న దోమల గూడ డివిజన్ ప్రత్యేక డివిజన్ చేయాలంటూ కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ శ్రేణులు జీహెచ్ఎంసీ వద్ద ఆందోళన చేశారు. 80 శాతం జనాభా కలిగిన డివజన్ పేరు తీసేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇప్పటికైనా తమ డివిజన్ పేరు మార్చాలనిఆందోళనకు దిగిన అఖిలపక్ష నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అలాగే చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లలితాబాగ్ డివిజన్, యాకుత్‌పుర నియోజకవర్గంలోని హరిబౌలి, చార్మినార్ నియోజకవర్గంలోని డివిజన్ల హద్దులు, పేర్లను మార్చాలంటూ ఎంఐఎం నేతల నుంచి ఫిర్యాదులందాయి. సికింద్రాబాద్‌లోని అడ్డగుట్ట, ఎల్బీనగర్‌లోని హైకోర్టుకాలనీ, ఉప్పల్‌లో

మాడ్గులపై సిఎం ఫోకస్ పెట్టేలా కృషి చేస్తా

-కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల, డిసెంబరు 15, ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికలల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల్లో జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎన్నికల చివరి రోజు మండలంలోని కొల్కులపల్లి, మాడ్గుల, రాందుగ్యాల గ్రామాలలో అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 30 గ్రామ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్‌లను, వార్డు సభ్యులను గెలించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే నేరుగా తన వద్దకు వచ్చి అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తారన్నారు. కొల్కులపల్లిలో భట్టు అనురాధ కిషన్‌రెడ్డిలు గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నారని, గుడి, బడికి అధిక ప్రాధాన్యత ఇచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని గుర్తుకు చేశారు. మరో అవకాశం ఇస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో ముదేంటి రజితను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా ప్రత్యేక నిధులు తెచ్చి మండలాన్ని అగ్రగ్రామిగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామస్తులకు సేవకుడిగా ఉంటా

ఉప సర్పంచ్‌గా జైపాల్

మొయినాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త : మండలపరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామ ఉప సర్పంచ్‌గా ఎర్ర జైపాల్ ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. మండలంలో 19 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరుగగా నాగిరెడ్డిగూడ

గ్రామంలో వార్డు మెంబర్‌లకు సర్పంచ్ ఎన్నికలకు మించి పోటాపోటి పోరు జరిగింది. ఎర్ర జైపాల్ ఇండిపండెంట్ వార్డు అభ్యర్థిగా విజయం సాధించారు. ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా సేవకుడినై పని చేసానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. ఏ సమయంలో ఎవరికి కష్టమొచ్చినా తన వంతు అండగా ఉంటానన్నారు.

ప్రజలతో మమేకమవ్వండి

గ్రామాభివృద్ధికి చేయూతనిస్తా

మంబాపూర్ పంచాయతీ పాలకవర్గానికి చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి హితవు

పెద్దేముల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: ప్రజాప్రతినిధులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటు వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో సర్పంచ్‌గా భారీ మెజార్టీతో విజయం సాధించిన భార్గవి, డిప్యుటీ సర్పంచ్‌గా ఎన్నికైన మోహిద్‌లు, మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్ అధ్వర్యంలో అంబెద్కర్ విగ్రహం వద్ద పట్నం మహేందర్‌రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మహేందర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించగా, ఆయన సైతం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ

మాట్లాడుతున్న పట్నం మహేందర్‌రెడ్డి

సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ప్రజలతో మమేకమవ్వాలని, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేయాలని అన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధికి ప్రభుత్వం ఎన్ని నిధులైన ఇస్తుందని, మరిన్ని అవసరమైన నిధులను అందించెందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ధన్‌రాజ్, జ్యోతి, శ్రీదేవి, స్వరూప అశోక్, నాయకులు అనంతయ్య, కిరన్, నవీన్, సత్తార్‌మియ్యా, లాజర్, ఎల్లప్ప, పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

నర్కోడ సర్పంచ్‌కి సత్కారం

శంషాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త : శంషాబాద్ మండలం నర్కోడ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన గడ్డం శేఖర్ యాదవును సోమవారం కొత్వాలుగూడ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగం యాదవ్, నీరటి నర్సింహ, నర్సింగ్ రావు, అల్వాల అంజనయ్య, జి ఎస్ ప్రవీణ్ కుమార్, జి ప్రవీణ్ యాదవ్, చేవెళ్ల రాజేష్, సి మహేష్ యాదవ్, మాణిక్ రెడ్డి, ఆర్ మహిపాల్, ఎ శ్రీనివాస్ యాదవ్, ఆర్ నాగరాజు, గుంట్రి దాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేశంపేట, డిసెంబరు 15 ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో పోలే పోగు రామయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్. కుటుంబ సభ్యులను పరామర్శించి సానిభూతి తెలియజేస్తూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జగన్మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు సుల్తాన్, అరవింద్,సత్యం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మద్దతుగా నగేష్ శెట్కార్ ప్రచారం

మనూర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో సర్పంచ్‌బరిలో ఉన్న అభ్యర్థులు తరపున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీసభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ సోమవారం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మద్దతుదారులను సర్పంచ్ లుగా ఎన్నుకుని గ్రామాభివృద్ధికి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో కాంగ్రెస్ మద్దతుదారు చీకుర్తి మీనాసతీష్‌కుమార్‌తోకలిసి నగేష్‌కుమార్ శెట్కార్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి, మాజీ సర్పంచ్‌లు శిరూర్ సాయిలు, అంజయ్య, సంజీవ్‌కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యుల ఫోరం అధ్యక్షులు, నాయకులు రవీందర్, మోహన్‌రెడ్డి, మారుతి, సాయిలు, కేతన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హక్కులు, చట్టాలపై అవగాహన

నారాయణఖేడ్, డిసెంబరు 15, ప్రభాతవార్త: నారాయణఖేడ్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు వారి హక్కు లు, చట్టాలపై అధికారులు అవగాహన కల్పించారు. పిల్లలరక్షణ, భద్రత అంశాలు, బాల్యవివాహాలు, బాలల లైంగికవేధింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకార్మిక నిర్మూలన, ఫైర్‌సేఫ్టీ విపత్తుల నుంచి జాగ్రత్తలు, సైబర్ క్రైం, సైబర్ బిల్లింగ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇప్పటి కంటే రెట్టింపు ఇళ్లు మంజూరు చేయిస్తా

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి - పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పూడూరు, డిసెంబరు 15, ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు సోమవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ, పూడూరు, కేరవల్లి, మంచన్‌పల్లి, సోమన్‌గుర్తి, గొంగుపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ప్రావేశపెట్టిందని గుర్తుచేశారు.

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

నిరుపేదలకు ప్రస్తుతం ఇచ్చిన ఇండ్లకు రెట్టింపుగా వచ్చే విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీఇచ్చారు. అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నాల్గులైన్ల రోడ్డు నిర్మాణానికి కృషిచేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మాకమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల పిఎసిఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల రఘునాథ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు దరక్షణ్ తరాఘవేందర్ మండలపార్టీ నాయకులు అజీంపటేల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పెద్దేముల్‌లో అయ్యప్ప పడిపూజ

పెద్దేముల్, డిసెంబరు 15, ప్రభాతవార్త: ఈ నెల 17న పెద్దేముల్‌లోని తన నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ జితేందర్‌రెడ్డి తెలిపారు. అయ్యప్ప భక్తులు, ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తన కుమారుడు అభినవ్‌రెడ్డి (కన్యస్వామి) మాలదారణ వేసుకున్న సందర్భంగా పడిపూజ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

కలిసి పనిచేద్దాం రండి

గెలపోటములు సర్వసాధారణం

అసత్య ఆరోపణలు వద్దు

ఎన్నికల వరకే రాజకీయం ఉండాలి

కుత్బుద్దీన్‌గూడ సర్పంచ్ మహమ్మద్ పాషా

మొయినాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త : మొయినాబాద్ మండలంలోని కుత్బుద్దీన్ గూడ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో మహమ్మద్ పాషా ప్రత్యర్థిపై 147 ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా విజయం సాధించిన తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కొత్తగా రాజాకీయం చేయడంలేదని, 2007 సంవత్సరంలో గ్రామానికి ఉపసర్పంచ్‌గా పనిచేసానని చెప్పారు. 2013లో సర్పంచ్‌గా ప్రజలు ఆశీర్వదించారని, వారికి నేను నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేసానని గుర్తు చేశారు. 2019లో కుత్బుద్దీన్‌గూడ గ్రామంలో ఎస్సి

సర్పంచ్ మహమ్మద్ పాషా

రిజర్వు అవ్వడంతో తన మద్దతుతో సర్పంచ్ పదవికి నామినేషన్ వేయించి ముందుండి ప్రచారం చేశానని చెప్పారు. గ్రామస్తులు తాను ప్రతిపాదించిన వ్యక్తిని గెలిపించారన్నారు. అదే అభిమానంతో తనను ఇప్పుడు సర్పంచ్‌గా గెలిపించారన్నారు.

పదవులున్నా లేకున్నా గ్రామస్తులతో కలిసి వారికి సేవచేసానని గుర్తుచేశారు. ఇన్ని సంవత్సరాల్లో ఎప్పుడు తాను ఓటమి చెంందలేదని, ప్రతిసారి ప్రజలు ఆదరించారని తెలి పారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వసాధా రణమని, తనపై పోటిలో ఉండి ఓడిన వారికి కూడ సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ఎన్నికల వరకే రాజకీయమని .. ఆ తర్వాత అందరూ కలిసి గ్రాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయద్దు

గ్రామ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయండి

వెంకిర్యాల పంచాయతీ పాలకవర్గానికి ఎమ్మెల్యే శంకర్ దిశానిర్దేశం

కొందుర్గు, డిసెంబరు 15, ప్రభాతవార్త : ప్రజలు ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధికి కృషిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే శంకర్ నూతన సర్పంచ్ మోత్కూర్ యాదమ్మను కోరారు. సోమవారం నాడు మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన మోత్కూరు జంగమ్మ. నూతన గ్రామ పంచాయతీ సభ్యులతో కలిసి షాద్నగర్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నూతన పంచాయతీ కార్యవర్గాన్ని అభినందించి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమిష్టిగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. తాను గ్రామ అభివృద్ధి కోసం అండగా ఉంటానని ఆయన నూతన కార్యవర్గానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకిర్యాల గ్రామ తాజా మాజీ మాజీ సర్పంచ్ రాజమోని లింగమయ్య గౌడ్, సంజీవపురం దేవాలయ కమిటీ



నూతన సర్పంచ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చైర్మన్ రాజమో నీ రాఘవేందర్ గౌడ్, ఉప సర్పంచ్ రమేష్ నాయక్, గ్రామ పెద్దలు చెక్కల రమేష్, యూనిసూ, కోలుముల అంజయ్య, సుధాకర్ గౌడ్, లక్ష్మణ్ నాయక్, చాకలి వెంకటయ్య, కే రవీందర్, నరసింహులు గౌడ్, గిరి మీ అశోక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధికి తమకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారిని అభినందించి గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తులతో కలిసి పని చేయాలని సూచించారు.

ఆమనగల్లులో చతికిలపడిన కాంగ్రెస్

12 స్థానాలకు మూడు చోట్ల విజయం

ఆమనగల్లు, డిసెంబరు 15, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కోనాపూర్ సర్పంచు పదవికి బెల్లంకొండ శ్రీలత ఏకగ్రీవమవడంతో మిగతా 12 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. అనంతరం 3 గంటల నుండి కౌంటింగ్ ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం సర్పంచు పదవులకు ఎన్నికైన అభ్య ర్థులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రం అందజేశారు. గెలుపొందిన వారిలో కోనాపూర్ గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీలతసైదులు (స్వతంత్ర) ఏకగ్రీవం, శంకర్‌కొండ తండా సర్పంచ్ మండ్లి రాములు (కాంగ్రెస్), మేడిగడ్డతండా సర్పంచ్ రాజేశ్వరి మల్లేశ్‌నాయక్ (కాంగ్రెస్), మంగళపల్లి గ్రామ సర్పంచి కరంటోతు మౌనికశివ (బిజెపి, బిఆర్ఎస్ ఉమ్మడి), చింతలపల్లి గ్రామ సర్పంచ్ కొప్పు యాదయ్య (స్వతంత్ర), రాంనుంతల గ్రామ సర్పంచ్ శ్రీనునాయక్ (బిఆర్ఎస్), ఆకుతోటపల్లి గ్రామ సర్పంచ్ నాలపట్ల నరేందర్‌రెడ్డి (స్వతంత్ర), శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ తెల్లమల్ల జంగమ్మ (బిఆర్ఎస్, బిజెపి ఉమ్మడి), సింగంపల్లి గ్రామ సర్పంచ్ శానమోని సత్యం(బిఆర్ఎస్), పోలెపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య (స్వతంత్ర), కొత్తకుంటతండా గ్రామ సర్పంచ్ పత్యనాయక్ (బిజెపి), చెన్నంపల్లి గ్రామ సర్పంచ్ ప్రశాంతి రవికుమార్ (కాంగ్రెస్), సీతారాంనగర్ తండా గ్రామ సర్పంచ్ సరితగోపాల్ (బిఆర్ఎస్) ఉన్నారు.

నానాజీపూర్ పంచాయతీ భవనానికి ముస్తాబు

20న ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు

శంషాబాద్, డిసెంబరు 15 ప్రభాతవార్త : ప్రజలు తమపై ఎంతో నమ్మకం పెట్టుకుని ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తామని శంషాబాద్ మండలం నానాజీపూర్ సర్పంచ్ మైలారం సురేఖ తెలిపారు. సోమవారం ఆమె ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామస్తులు ఈనెల 20న జరగనున్న ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా పంచాయతీ భవనాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల సమస్యలు పరిష్కారంలో ఆలు పెరగని పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ కుమార్, సిద్దేశ్వర, రాధిక, శివలింగం, సంతోష్ కుమార్, రమేష్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, భార్గవి, ప్రశాంత్, కృష్ణ, వెంకటేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాన్ని ముస్తాబు చేస్తున్న దృశ్యం

ఎమ్మెల్యేను కలిసిన పెద్ద షాపూర్ తండా సర్పంచ్ రవి

శంషాబాద్ మండలంలోని పెద్ద షాపూర్ తండా నూతన సర్పంచ్ రవి నాయక్ తో పాటు నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



నూతన సర్పంచ్ కొమ్ము కృష్ణను సన్మానిస్తున్న మహిళా ఫ్యామిలీ కౌన్సిలర్ వేదవతి

మూడు రోజుల్లో వాటర్ ట్యాంక్ సమస్య పరిష్కారిస్తా

- తొమ్మిదిరేకుల సర్పంచ్ కరుణాకర్ రెడ్డి

కేశంపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త: గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తొమ్మిదిరేకుల గ్రామ సర్పంచ్ కవిత కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం గ్రామములో ఎస్సీ కాలని దగ్గర ఉన్న ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నుండి ఫ్లో అయిన నీళ్లు గుంతలు నిండి రోడ్ల పై నీరు పారడం గమనించిన సర్పంచ్ సమస్యలపై స్పందించి మూడు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ చూసినా సమస్యలు కనపడుతున్నాయని ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని గ్రామంలో ఇటువంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామని అందరి సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అవినాష్ గౌడ్, ఉప సర్పంచ్ ఉడ్తవత్ రవి నాయక్, వార్డు సభ్యులు లచ్చి రాంనాయక్, కావలి వసంత సత్తయ్య, పొగుల నర్సింలు, పొగుల నరేష్, కందెన సంతోష శివయ్య, గుత్తి చంద్రయ్య, నాగిళ్ల ప్రేమలత యాదయ్య, గ్రామస్తులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి ,గుత్తి రంగయ్య, భీమ్ రెడ్డి సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బీసా గోవర్ధన్ రెడ్డి, ఏనుముల పాండురంగారెడ్డి, కానుగుల చెన్నయ్య , నాగిళ్ల బాలయ్య పాల్గొన్నారు.

సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్ కరుణాకర్ రెడ్డి

నందిగామ ప్రగతి పథంలో పయనించాలి

నందిగామ, డిసెంబరు 15, ప్రభాతవార్త : పిలిస్తే పలికే నాయకుడు.. ఆపదలో అన్నా అంటే నేనున్నా అని కొండంత భరోసా ఇచ్చే కొమ్ము కృష్ణ సర్పంచ్‌గా గెలుపొందడం హర్షణీయమని మహిళా ఫ్యామిలీ కౌన్సిలర్ వేదవతి అన్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో ఆమె సర్పంచ్ కొమ్ము కృష్ణను, ఉప సర్పంచ్ సార వెంకటేష్ గౌడ్ ను ఘనంగా సన్మా నించారు.. అనుభవజ్ఞుడైన కొమ్ము కృష్ణ హయాంలో నందిగామ ప్రగతి పథంలో పయనిస్తుందని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ గౌడ్, రాజ్ కుమార్, సత్తిపండు, రామచంద్రయ్య, రమేష్, గోపాల్, జంగయ్య, అంతయ్య తదితరులు ఉన్నారు.

లింగంధనలో 80 గడ్డివాములు దగ్ధం

కేశంపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త : కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధమైన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగిళ్ళ విష్ణుకు చెందిన తన వ్యవసాయ భూమిలో సర్వే నెంబర్ 133/18లో దొడ్డిలో పశువుల కోసం గడ్డిని నిల్వచేశాడు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 3గంటల సమయంలో అంటుకుని పూర్తిగా బూడిద పాలయ్యాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామ సీనియర్ నాయకులు, మధుసూదన్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకుని చూడగా అప్పటికే 80 గడ్డివాములు దగ్ధమయ్యాయని తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి గడ్డివాములకు మంటలు అంటించి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, ఘటనకు పాల్పడిన నిందితులపై చర్యలు తీసుకుంటామని అన్నారని బాధితుడు మీడియాకు తెలిపారు. పశువులను మేపేందుకు నిలువ ఉంచిన గడ్డి వాము కాళీ బూడిదవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతు నాగిళ్ల విష్ణు వేడుకున్నాడు.

ఎర్రచెరువుపై పరిశ్రమల దరువు

అనుమతులు లేకుండానే చెక్ డ్యామ్ కూల్చివేత

స్మాల్ ఇండస్ట్రీస్ యాజమాన్యాల నిర్వాకం

ప్రశ్నార్థకంగా పదివేల ఎకరాల భవిష్యత్తు

సాగునీరుకు దారేదని రైతుల గగ్గోలు

గుమ్మడిదల, డిసెంబరు 15, ప్రభాతవార్త: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో స్మాల్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు చేపడుతున్న భూమి అభివృద్ధి పనులు ఇప్పుడు రైతుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. 109 సర్వే నెంబర్‌కు ఆనుకుని ఉన్న ఎర్రచెరువుకు వర్షా కాలంలో నీరు చేరేందుకు కీలకంగా ఉన్న కట్టు కాలువ-చెక్ డ్యామ్‌ను ఎలాంటి అనుమతులు లేకుండానే కూల్చివేసి, భూమి లెవెలింగ్ పనులు జరపడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఈ ఎర్ర చెరువు గొలుసుకట్టుగా గుమ్మడిదల మొదలుకొని వీరన్నగూడెం, బొంతపల్లి, జిన్నారం, గ్రామాలు వ్యవసాయం మీద ఆధారపడి కింద భాగంలో ఉన్న సుమారు 10,000 ఎకరాల వ్యవసాయ భూములు సాగు అవుతున్నాయి. చెరువుకు నీరు చేరే మార్గాన్ని మూసివేయడం అంటే రైతుల గొంతు నొక్కినట్టేనని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడినా నీరు చెరువుకు చేరదు. చెరువు ఎండిపోతే మా పంటలు ఎక్కడికి పోవాలి? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, చెరువుల సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ జలవనరులపై దాడి జరగడం వెనుక ఎవరి

ఎర్ర చెరువులోకి నీరు వచ్చే కాలువ

అనుమతులు ఉన్నాయి? మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు ఈ వ్యవహారంపై ఇప్పటివరకు స్పందించకపోవడం అనేక అను మానాలకు తావిస్తోంది. అభివృద్ధి పేరుతో వ్యవ సాయాన్ని, నీటి వనరులను నాశనంచేస్తే రాబోయే రోజుల్లో గుమ్మడిదల ప్రాంతం తీవ్ర నీటి సం క్షోభం, రైతుల ఆత్మహత్యలు, పంట నష్టాలతో అల్లాడే పరిస్థితి తప్పదని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. తక్షణమే ఈ అక్రమభూమి అభి వృద్ధి పనులను నిలిపివేసి, కూల్చివేసిన కట్టు కాలువ-చెక్ డ్యామ్‌ను పునర్నిర్మించి ఎర్రచెరువును రక్షించాలని రైతులు, ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. పరిశ్రమల కోసం రైతుల బతుకులను బలి ఇస్తారా? లేక జలవనరులను కాపాడుతారా? ఇదే ప్రశ్న గ్రామాలలోని ప్రజలు, రైతులకు ఆందోళనకు గురిచేస్తుంది. ఇప్పటికైనా ఎర్రచెరువుకు నీరువచ్చే కట్టుకాలువ మునుపటిలా వదిలేసి మిగిలిన భాగాన్ని చిన్న పరిశ్రమలకు ఏర్పాటు చేసుకోవాలని కోరుచున్నారు.

సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హితవు

కేశంపేట, డిసెంబరు 15, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో కొనాయపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి సర్పంచ్ సొప్పరి ధనలక్ష్మి రామకృష్ణ

అక్రమ పార్కింగ్....అవస్థలు పడుతున్న విద్యార్థులు

-పార్కింగ్ తొలగించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి

,శ్యాంలాల్ బిల్డింగ్స్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ముందు పార్కింగ్ చేసిన బైకులు,ఆటోలు.

బేగంపేట డిశంబరు 15,ప్రభాతవార్త

బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (జీరా) ముందు స్థానికంగా ఉండే వారు కొందరు తమ ద్విచక్రవాహనాలను,ఆటోలను పాఠశాల ముందు పార్కింగ్ చేస్తుండటంతో విధ్యార్థులు,ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి రోజు ఉదయాన్నే పాఠశాలకు వచ్చిన విధ్యార్థులు పాఠశాల గేటుకు అడ్డంగా ఉంటున్న వాహనాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాల ముందు గల్లీలో నివాసం ఉండే కొందరు తమ వాహనాలను పాఠశాల ముందు పార్కింగ్ చేసి వెళుతుండటంతో పాఠశాలకు విధ్యార్థులను తీసుకు వచ్చే తల్లి దండ్రులు,ఆ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.గల్లీ చిన్నగా ఉండటం,పాఠశాల ముందు రోడ్డు ఆక్రమించి వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో ఈ సమస్య తలెత్తుతుందని,స్థానికంగా ఉండే వారు ఈ ప్రాంతంలో అనుమతులకు విరుద్దంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం,వాటిని కిరాయిలకు ఇస్తుండటంతో వారికి పార్కింగ్ లేకుండా పోతుండటంతో అక్కడ నివసించే వారంతా తమ వాహనాలను పాఠశాల ముందు రోడ్డుపైన నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసి వెళుతున్నారని,దీంతో ఈ గల్లీలో ప్రయాణం సాగించాలంటే నరక ప్రాయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని శ్యాంలాల్ బిల్డింగ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ముందు ఉన్న అక్రమ పార్కింగ్‌ను నివారించాలని స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మానవీయ గురుశిష్యబంధ ప్రతిరూపం ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథం : కె.వి.రమణాచారి

గ్రంథావిష్కరణ కావిస్తున్న రమణాచారి, వెంకటరెడ్డి, నరసింహాచార్య రామాచార్యులు తదితర అతిథులు

రవీంద్రభారతి, డిసెంబరు 15 ప్రభాతవార్త :

మానవీయ విలువలు, గురుశిష్య బంధాలకు ప్రతిరూపం ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథమని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డా. బి.రామాచార్యులు ఆత్మానుదర్శనం వ్యాఖ్యానంతో రచించిన ఆదిశంకరాచార్య ప్రశ్నోత్తర రత్నమాలిక గ్రంథాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన రమణాచారి విశిష్ట అతిథులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా. వెనిగళ్ళ రాంబాబు, సంస్థ అధ్యక్షుడు సాధన నరసింహాచార్య, కార్యదర్శి శంభునికుమార్, సంయోజకుడు నరేంద్రకృష్ణ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. సాధన సాహితీ స్రవంతి, హైదరాబాద్ ఆధ్వర్యంలో రెడ్‌హిల్స్‌లోని డా. కె.వి.రమణ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రమణాచారి మాట్లాడుతూ ఆదిశంకరుల జీవితం ప్రతీఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ గ్రంథం యువతకు దిక్సూచిగా నిలుస్తుందని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానాన్ని అందించడం జరుగుతుందని, దానికి తగ్గ సమాధానం కూడా శంకరాచార్యులవారు ఇచ్చారని, ఆ సంస్కృత శ్లోకాలను రామాచార్యులు తెలుగులోకి అనువదించారని ప్రశంసించారు. కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షోపన్యాసంలో ఉత్తమ గురువు, ఉన్నత శిష్యుల అనుబంధం, జ్ఞాన తృష్ణ తెలుసుకోవడానికి ఈ గ్రంథం తోడ్పడుతుందని స్పష్టం చేశారు. చివరిగా డా. వెనిగళ్ళ రాంబాబు గ్రంథ పరిచయం కావించారు.

వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు ఏర్పాట్లు : చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చార్మినార్,డిసెంబరు 15 ప్రభాతవార్త :

చౌక్ మైదాన్ చార్మినార్ శ్రీ బాలాజి మందిరంలో 30వ తేదీన అత్యంత వైభవంగా శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు జరగనున్నాయని,వేలాది మంది భక్తులు వైకుంఠ మహోత్సవాలలో పాల్గొంటున్నారని,అన్ని వసతులు కల్పించాలని కోరుతూ బాలాజీ మందిరం ప్రధాన అర్చకులు శృంగారరమణాచార్యులు చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.డిసెంబరు నెల 30వ తేదీన జరగన్ను శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు జిహెచ్ఎంసి తరుపున ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యారసాని వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ధనుర్మాస మహోత్సవాలకు ముస్తాబైన సంగమేశ్వర వేంకటేశ్వర స్వామివార్ల దేవాలయం

నాంపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ నిర్వహణలో గాంధీ నగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన మహాన్మిత శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి వార్ల దేవాలయం నేడు 16మంగళవారం నుండి 2026 జనవరి 15 వరకు నెలరోజులపాటు జరిగే ధనుర్మాస మహోత్సవాలను ముస్తాబైంది. శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత వైభవంగా శ్రీ పాంచరాత్రాగమానుసారంగా వైష్ణవ సంప్రదాయం ప్రకారం ధనుర్మాస (తిరుప్పావై) మహోత్సవాలు కన్నుల పండువగా జరగనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లక్ష్మారెడ్డి, ఛైర్మన్ బి.సి.వెంకటేశ్వరరావు, ప్రధానార్చకుడు ఎం.చంద్రశేఖర్‌శర్మలు తెలిపారు. ఈ సందర్భంగా ధనుర్మాస విశేష కైంకర్యాల(పూజలు) వివరాలు వారు వెల్లడించారు. డిసెంబరు 16 మంగళవారం సాయంత్రం 5గంటలకు తిరుప్పావై ప్రబంధ సేవాకాలం ప్రారంభం, ప్రథమ పాశురం ప్రారంభం; 23 మంగళవారం ఉదయం 9.30లకు శ్రవణా నక్షత్రం శ్రీవారి కళ్యాణం; 26 శుక్రవారం ఉదయం 9లకు లక్ష తులసీ అర్చన; 30 మంగళవారం ఉదయం 3లకు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ఉదయం 3గంటల నుండి శ్రీవారి అభిషేకం, తదుపరి అలంకారం, విశేష పుష్పాలంకరణ, వైకుంఠ రంగనాథుడి అలంకారం, ఉత్తరద్వార దర్శనం, వెండి పుష్పార్చన; 2026 జనవరి 8 గురువారం రాత్రి 7లకు దీపోత్సవం; 11 ఆదివారం ఉదయం 7లకు కూడారై ఉత్సవం; 14 బుధవారం ఉదయం 10లకు గోదాకళ్యాణ మహోత్సవంలతోపాటు ప్రతీరోజూ సాయంత్రం 5గంటల నుండి విష్ణు సహస్రనామ పారాయణం తదితర పూజాది కార్యక్రమాలుంటాయని వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రులు కావాలని,ధనుర్మాస మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులతో మాదాపూర్ డిసిపి సమావేశం

-నూతన సంవత్సర వేడుకలపై సూచనలు

గచ్చిబౌలి, డిసెంబరు 15 ప్రభాతవార్త

నూతన సంవత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని మాదాపూర్ జోన్‌లో వేడుకల నిర్వహణపై మాదాపూర్ డిసిపి రితిరాజ్ పలు సూచనలు చేశారు. ఈ మేరకు మాదాపూర్ జోన్ పరిధిలోని పోలీసు అధికారులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులతో సోమవారం గచ్చిబౌలిలోని డిసిపి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. వేడుకలు నిర్వహించే నిర్వాహకులు ఈనెల 21వ తేదీలోపు సిపిపిఎంఎస్ పోర్టల్‌లో పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతో పాటు వేడుకల్లో డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, సైబరాబాద్ పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని హెచ్చరించారు. వేడుకలు నిర్వహించే ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులు ఫైర్

సమావేశంలో మాట్లాడుతున్న మాదాపూర్ డిసిపి రితిరాజ్ తదితరులు

సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనుమతి మేరకే సౌండ్ సిస్టం వాడాలని, సౌండ్ పొల్యూషన్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. దీంతో పాటు కేపాసిటీకి మించి పాసులు జారీ చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేడుకలు నిర్వహించే ప్రాంతంలో సరైన పార్కింగ్ వసతి ఉండే విధంగా చూసుకోవాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల ఏసిపిలు, వివిధ పోలీస్ స్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు, అధికారులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, పబ్‌ల నిర్వాహకులు పాల్గొన్నారు.

గోపన్‌పల్లి రంగనాథుడి మాన్యం భూమిలో రహదారి బంద్

రోడ్డును ధ్వంసం చేసి బోర్డులు ఏర్పాటు

గచ్చిబౌలి, డిసెంబరు 15 ప్రభాతవార్త

గోపన్‌పల్లిలోని పురాతన రంగనాథస్వామి దేవాలయం మాన్యం భూములను ఆక్రమించి అక్రమంగా ఏర్పాటు చేసిన రహదారిని దేవాదాయ శాఖ అధికారులు సోమవారం బందు చేశారు. ఈమేరకు ప్రైవేటు నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిన రహదారిని ధ్వంసం చేసి సదరు భూమి రంగనాథస్వామి దేవాలయ భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. జెసిబిలతో రహదారిని ధ్వంసం చేయడంతో పాటు రాకపోకలు సాగకుండా కందకాలు తవ్వారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గోపన్‌పల్లి గ్రామంలో దాదాపు 500 సంవత్సరాల పురాతన రంగనాథ స్వామి దేవాలయం ఉంది. ఈ దేవాలయం మాన్యం కింద గోపన్‌పల్లి వ్యాప్తంగా ఎకరాల కొద్దీ భూములు ఉండగా, గోపన్‌పల్లి సర్వే నెంబరు 268లో సైతం 13.18 ఎకరాల దేవుని మాన్యం భూమి ఉంది. కాగా ఈ భూమికి ఆనుకొని ఉస్మాన్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో వెలుస్తున్న భారీ బహుళ అంతస్థుల నిర్మాణాల చూపు పడింది. తమ నిర్మాణాలకు దగ్గరి దారి కోసం దేవుని మాన్యం భూములను ఆక్రమించి రహదారి నిర్మాణం చేపడుతున్నారు. గతంలో సిసి రోడ్డు వేయగా, దేవాదాయ శాఖ అధికారులు తొలగించారు. తాజాగా మరోసారి మట్టి దారిని ఏర్పాటు చేసి రాకపోకలు చేపట్టారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువస్తూ ప్రభాతవార్త డిసెంబరు 8వ తేదీన రంగనాథ దేవుని మాన్యం భూములు అన్యాక్రాంతం పేరుతో కథనం ప్రచురించింది. దీనిపై దేవాదాయ శాఖ అధికారులు స్పందించి రహదారిని గతంలోనే పరిశీలించారు. నిర్మాణ సంస్థలకు కొంత సమయం ఇచ్చి ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని తేల్చిచెప్పారు. ఇందులో భాగంగా సోమవారం దేవాదాయ శాఖ ఈఓ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామస్థులతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు జెసిబిలతో అక్రమ రహదారిని ధ్వంసం చేశారు. సదురు దారిలో రాకపోకలు సాగకుండా కందకాలు తవ్వడంతో పాటు సదరు భూమి రంగనాథ స్వామి దేవుని మాన్యం అంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ రంగనాథస్వామి దేవుని మాన్యం భూముల ఆక్రమణకు పాల్పడితే చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, అధికారులు పాల్గొన్నారు.

దేవుడి మాన్యం భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేస్తున్న అధికారులు

తెలుగు భాషాభివృద్ధికి ఉద్యమించిన మాడపాటి హనుమంతరావు

చిక్కడపల్లి డిసెంబర్ 15,ప్రభాతవార్త : నిజాం పాలనలో తెలుగు భాషా భివృద్ధికి ఉద్యమించిన ప్రముఖులలో మాడపాటి హనుమంతరావు ముఖ్యుడు అని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ఆంధ్ర మహా సభ ఏర్పాటు కు కృషి చేసి జాతీయ ఉద్యమం లో పాల్గొని తదుపరి హైదరాబాద్ కార్పొరేషన్ తొలి మేయర్ గా రాష్ట్ర శాసన మండలి తొలి చైర్మన్ గా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం ఆలోచించిన మహా నాయకులు మాడపాటి హనుమంతరావు అని చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గానసభ నిర్వహణ లో అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మాడపాటి హనుమంత రావు యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ మాట్లాడుతూ మాడపాటి సామాజిక కృషికి గుర్తింపు గా కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మ భూషణ్ పురస్కారం తో గౌరవించింది అని గుర్తు చేశారు బాలికల విద్య ను ప్రోత్సహించే నిమిత్తం విద్యా సంస్థ ఏర్పాటు చేశారు అని అదే నారాయణ గూడ లోని మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల అని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై సెన్సార్ బోర్డు సభ్యుడు ఎస్ బి రామ్, గాన సభ సభ్యులు భమిడిపాటి ఉష శంకర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కొల్లేటి దామోదర్ గుప్తా, చిత్రంలో గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్దన మూర్తి తదితరులున్నారు

గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి నారాయణ రావు

చిక్కడపల్లి డిసెంబర్ 15 (ప్రభాతవార్త :

గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి నారాయణ రావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు గ్రంథాలయాల పురోభివృద్ధికి కృషి చేయాలని నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ, కోదాటి నారాయణ రావు కుమారుడు కోదాటి యుగంధర్ అన్నారు. సోమవారం అశోక్ నగర్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆవరణంలో గ్రంథాలయ ఉద్యమ నేత కోదాటి నారాయణ రావు 112వ జయంతి సభ కామన్ డయాస్ సంస్థ అధ్యక్షులు తంగెళ్లపల్లి కనకా చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోదాటి నారాయణ కుమారుడు కోదాటి యుగంధర్, గ్రంథాలయ రిటైర్డ్ ఉద్యోగి వై.విజయలక్ష్మి(కోదాటి కోడలు)లను ఘనంగా సత్కరించారు. బీ ఆర్ ఎస్ యువనేత ముఠా జయసింహా , సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ. , గ్రంథా లయ రిటైర్డ్ ఉద్యోగి బుచ్చయ్య శేఖర్ గుప్త, గ్రంథాలయ ఉద్యోగులు ఎం. సుబ్బ లక్ష్మి సీతామహాలక్ష్మి అవినాష్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు. కోదాటి యుగంధర్ మాట్లాడుతూ జాతీయ ఉద్యమం లోనూ గ్రంథాలయ ఉద్యమం లోనూ కోదాటి నారాయణ రావు చేసిన సేవలు చిరస్మరనీయమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ ఉద్యోగులను, జర్నలిస్టు లను, గ్రంథా లయ అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థులను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. పది మంది కవులు కవితా గానం చేశారు. ప్రశాంతి, ప్రవల్లిక, రేణుక, రాజేష్ ఉద్యోగు లను, పాత్రికే యులు చిలుకూరి అఖిలేష్, గుడి గణేష్, జయ సూర్య లను సత్కరించా రు.ఈటల సమ్మన్న, వలభోజు బోనాల ప్రకాష్ బసవోజు బొలిముంత వెం కట రమణ విజయ భారతి ,సురేష్, ఆంజనేయులు కవులను సత్కరించారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చిక్కడపల్లి ,డిసెంబర్ 15, (ప్రభాతవార్త) : బాగ్‌లింగంపల్లి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. స్థానిక కళాశాల ప్రాంగణంలో ఎంబిఏ జూనియర్ల కోసం సీనియర్ ఎంబిఏ విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ , స్టూడెంట్ కౌన్సెలర్ మిటికా క్రమశిక్షణపై స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. ఈ వేడుక పాటలు, నృత్యం , బీట్‌బాక్సింగ్ వంటి ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో నిండిపోయింది. మిస్టర్ ఫ్రెషర్, మిస్ ఫ్రెషర్ పెర్ఫార్మర్ ఆఫ్ ది డే వంటి శీర్షికలను ప్రకటించగా పాల్గొనేవారు అధ్యాపక సభ్యులను కూడా సత్కరించారు.

వల్లభాయ్ పటేల్‌కు ఘననివాళి

అత్తాపూర్ డిసెంబర్ 15,ప్రభాతవార్త :

సర్దార్ వల్లభాయ్ పటేల్ 75 వ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్‌లో హైద ర్ గూడా సర్దార్ పటేల్ చౌర స్తాలో పటేల్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షులు సులిగె వెంకటేష్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు బిజెపి కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ,బిజెపి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ నిరం కుశ నిజాం మెడలు వంచి ఆనాటి భారతదేశ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ రజాకార్ల పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిం చారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోండ్ర కొమురయ్య, అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్, కాడెం సుధాకర్, సత్యనారాయణ ముదిరాజ్, సాబాద విజయ్ కుమార్ , ఎస్. జ యానంద్ రెడ్డి, ఆర్. రాజశేఖర్, కే. కిరణ్ చారి, గొరిగి రాజు రావుల జగ న్, పి. వెంకట్ రెడ్డి, కొంగళ్ల బుచ్చయ్య, కాకులారం కృష్ణ, బీట్కూరి సతీష్, లఖన్, శివరాజ్, పొట్ట అనిల్, శ్రీకాంత్ చారి బీస భరత్ లక్ష్మీకాంత్ రెడ్డి మరియు కార్య కర్తలు నాయకులు యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వివేక్ నగర్ బస్తీ అధ్యక్షుడి మృతి

చిక్కడపల్లి డిసెంబర్ 15 (ప్రభాతవార్త) : గాంధీనగర్ డివిజన్ చిక్కడపల్లి లోని వివేక్ నగర్ బస్తీ వాస్తవ్యుడు,బస్తీ కమిటీ అధ్యక్షుడు జి.చెన్నయ్య సోమవారం ఆకస్మిక మృతి చెందారు. సమాచారం అందుకున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ లు చెన్నయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం పైలట్ ప్రాజెక్టు

(మొదటి పేజి తరువాయి)

నాణ్యమైన బోధన సిబ్బందితో విద్యను అందిస్తామన్నారు. ప్రత్యేకంగా పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయటానికి పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవటం జరుగుతుందని తల్లిదండ్రులు ,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు ఎక్కువ దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండ కుటుంబంతో కలిసి ఉంటూనే ఉత్తమ విద్యను పొందగలుగుతారని అన్నారు. పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయటానికి రెండు విద్యాసంస్థలు భాగస్వామ్యం కావటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుమమ్ నాయర్, ఉపాధ్యాయులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం ప్రయోజనకరం : విశాల్‌కుమార్

హైదరాబాద్ డిసెంబరు 15 ప్రభాతవార్త ;

విద్యతోపాటు విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం చాలా ప్రయోజనకరం అని, ఇది నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం మరియు పట్టుదల స్ఫూర్తిని పెంపొందించడంలో సహాయపడుతుందని జాతీయ మాజీ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు, జాతీయ కోచ్ కె.విశాల్‌కుమార్ తెలిపారు,గుండ్ల పోచంపల్లి, డిఆర్ఎస్ఐఎస్ క్యాంపస్‌లో మూడు రోజులపాటు జరిగే డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ 23వ వార్షిక క్రీడా పోటీలను సోమవారం విశాల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన మార్చ్ పాస్ట్ విద్యార్థుల నుండి అయన గౌరవ వందనం స్వీకరించి, క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రసంగిస్తూ క్రీడలు పిల్లలను తెలివిగా చేస్తాయని. వారి మెదడు శాస్త్రీయంగా బాగా పనిచేస్తుందని, వారు విద్యాపరంగా మెరుగ్గా రాణించడానికి సహాయపడుతుందని. కాబట్టి పిల్లలు క్రీడలు ఆడటానికి అనుమతించడంలో రాజీ పడొద్దని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉంటారని, మంచి సమన్వయాన్ని అందించి, సృజనాత్మకంగా ఉండటం నేర్చుకుంటారని చెప్పారు. డిఆర్ఎస్ఐఎస్ డైరెక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ క్రీడలు మన జీవితాల్లో బహుముఖ,సమగ్ర పాత్ర పోషిస్తాయని,క్రీడా స్ఫూర్తి వంటి విలువలను కూడా పెంపొందిస్తుందని గుర్తించి డిఆర్ఎస్ వంటి ఉత్తమ అంతర్జాతీయ పాఠశాలలు అత్యాధునిక క్రీడా సామాగ్రి, సదుపాయాలను కల్పించి విద్యార్థులను క్రీడలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తుందని తెలిపారు. డిఆర్ఎస్ఐఎస్ ప్రిన్సిపాల్ ఐ.వేణుగోపాల్ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, సమయ నిర్వహణ మరియు అభిజ్ఞా నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా విద్యా పనితీరును మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ హెడ్ డా.మురమళ్ళ భరత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పూజ సక్సేనా, హాస్టల్ హెడ్ రాజేంద్రప్రసాద్, అడ్మిన్ హెడ్ వినోద రంజన్, తదితరులు పాల్గొన్నారు.

డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ వార్షిక క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న జాతీయ మాజీ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు కె.విశాల్‌కుమార్

ఆరు రోజులు.. 200ల నిఘా నేత్రాలు.. చివరికి చిక్కిన అగంతకులు

- వజ్రాభరణాలతో కూడిన బ్యాగు స్వాధీనం
- వాహనం, ఇద్దరు నిందితుల అరెస్ట్

బంజారాహిల్స్, డిసెంబరు 15, ప్రభాతవార్త:

ఆరు రోజులపాటు దాదాపు 200ల మేర నిఘా నేత్రాలు జల్లడపట్టి ఒక బాధితురాలు పోగోట్టుకున్న ఖరీదైన వజ్రాభరణాలతో కూడిన బ్యాగును తిరిగి అప్పగించిన సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 11లో నివసించే స్వాతి అగర్వాల్ (41) ఈ కామర్స్లో వస్త్ర వ్యాపారం చేస్తుంటుంది. ఈ నెల 13న బ్యాంకులో డబ్బులు జమ చేయడానికి తన వాహనంపై వెళ్తుంది. డబ్బులు, వజ్రాభరణాలతో కూడిన తన బ్యాగును కాళ్ల వద్ద పెట్టుకొని వెళ్తుండగా మినిస్టర్ క్వార్టర్స్ వద్ద రోడ్డు ఎత్తుగా ఉండడంతో ఆమె కాళ్ల దగ్గర భద్రపరిచిన హ్యాండ్బ్యాగ్ పడిపోయింది. ఈ విషయాన్ని ఆమె గమనించకుండా బ్యాంక్‌కు వెళ్లి చూసుకోగా కనిపించలేదు. అదే సమయంలో ఓ ఆస్పత్రిలో వైద్యురాలిగా పనిచేస్తున్న మహిళ తన బిఎండబ్ల్యూ కారులో వెళ్తుండగా ఈ బ్యాగు కిందపడటాన్ని గుర్తించింది. డ్రైవర్ కారు ఆపి ఆ బ్యాగ్‌ను వైద్యురాలికి అందించాడు. అదే సమయంలో వెనుక వాహనంపై ఉన్న ఇద్దరు యువకులు ఈ విషయాన్ని గమనించారు. నేరుగా ఆ వైద్యురాలి వద్దకు వెళ్లి ఈ బ్యాగ్ మీదేనా? అంటూ ప్రశ్నించారు. తనది కాదని, పోలీసులకు అప్పగిస్తానని ఆమె చెప్పి కారులో ముందుకు వెళ్లింది. ఈ ఇద్దరు యువకులు అప్రమత్తమై కొద్దిదూరం ఆమెను అనుసరించి రోడ్డు నంబర్12లో ఆమె కారుకు అడ్డుగా బైక్‌ను నిలిపి బ్యాగ్ పోగొట్టుకున్న మహిళ మినిస్టర్ క్వార్టర్స్ సమీపంలో ఏడుస్తూ కూర్చుందని, తాము అప్పగిస్తామని నమ్మించి బ్యాగుతో అక్కడి నుంచి ఉడాయించారు. బాధితురాలు స్వాతి అగర్వాల్ బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించి డైమంగ్ పెండెంట్, బంగారు గాజులు, చెవి రింగులు, మూడు సెల్ఫోన్లు, 15 ఏటీఎం కార్డులు, ఇతర ధృవపత్రాలు ఉన్న తన బ్యాగు పోయిందంటూ ఫిర్యాదు చేసింది. దీంతో బంజారాహిల్స్ క్రైం పోలీసులు రంగంలోకి దిగి సీసీ కెమెరాలను పరిశీలించారు. నిందితులు బంజారాహిల్స్, ఫిలింనగర్, మాదాపూర్, జూబ్లీహిల్స్, యూసుఫ్ గూడ ప్రాంతాల నుంచి కెమెరాలక



ధనుర్మాస పూజల్లో స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

నేటి నుండి శ్రీవారి ఆలయంలో

ధనుర్మాస పూజలు

కొడంగల్,డిసెంబరు15,ప్రభాతవార్త: పేదల పెన్నిధిగా పేరుగాంచి, రెండవ తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర దేవాలయంలో మంగళవారం నుంచి ధనుర్మాస పూజలు కొనసాగనున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవాలయంలో మాదిరిగానే వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయంలో ప్రతి రోజు వేకువ జామున సుప్రభాత సేవతో మొదలుకొని శ్రీమాన్ ధరూరి శ్రీనివాసాచారి అధ్వర్యంలో తిరుప్పావై పారాయణం ప్రవచనాలు ఉంటాయన్నారు. ధనుర్మాస పూజల్లో భాగంగా స్వామి వారికి విశేష అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతిరోజు ఉదయం 4 గంటలకు సన్నాయి, 5గంటలకు సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, 6గంటలకు తిరుప్పావై పారాయణం ప్రవచనం అనంతరం ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు నందారం శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళవారంతో ప్రారంభమయ్యే ధనుర్మాస పూజలు జనవరి 14 వరకు ప్రతిరోజు కొసాగుతాయన్నారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే జనవరి 14న మధ్యాహ్నం గోదాదేవి కళ్యాణోత్సవం ,తిరుచ్చి ఉత్సవ ఊరేగింపు ఉంటుందన్నారు. 15న మకర సంక్రాంతి, 16న కనుమ, నీరాటోత్సవం, అంతకార తిరుమంజనం ఉంటుందన్నారు. అలాగే పద్మావతి అమ్మవారికి అలంకరణ పూజలు వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ధనుర్మాస పూజల్లో భాగంగా భక్తుల గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గోదాదేవి కళ్యాణోత్సవం జరుపబడుటకు భక్తులు రూ.1551 చెల్లించి తమ గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలన్నారు.

గోదారంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు

ఘట్‌కేసర్, డిసెంబరు 15, ప్రభాతవార్త: శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం ధనుర్మాసం. సంక్రాంతి పండుగకు ఒక నెలరోజుల ముందు నుంచి ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈధనుర్మాసంలో ఉదయం, సాయంత్రం ఇంటిని శుభ్రం చేసి రెండు పూటలా దీపారాధన చేయడం వల్ల శ్రీమహాలక్ష్మి కరుణా, కటాక్షాలు సిద్ధిస్తాయని అర్చకులు చెబుతున్నారు. సూర్యుడు ధనుస్సురాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే వరకు అంటే సంక్రాంతి పండుగ రోజు ఉత్తరాయణం పెట్టే వరకు ధనుర్మాసం కొనసాగుతుంది. వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస వ్రతాన్ని ఆచరించే వారు గోదాదేవి, శ్రీకృష్ణుడు/రంగనాథస్వామిలను పూజిస్తారు. తిరుప్పావై పాశురాలను రోజుకు ఒక్కటి గానం చేయడంతో పాటు స్వామి, అమ్మవార్లకు పొంగలి నివేదించాలని చెబుతారు. ధనుర్మాసంలో నెలరోజులు ప్రతిఒక్కరూ ఇంటిముందు తెల్లవారుజామునే ముగ్గులు వేసి గొబ్బెమ్మలు, గుమ్మడి పూవులతో అలంకరించి మహాలక్ష్మి రూపంలో ఉన్న గొబ్బెలను ఆరాధిస్తే శుభం కల్గుతుందని విశ్వసిస్తారు. సూర్యోదయానికి ముందే స్నానం ఆచరించి నిష్టతో స్వామిని కొలిచేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేతమన్నారు రంగనాయకస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి నెలరోజుల పాటు ధనుర్మాస ఉత్సవాలు జరుగనున్నాయి. ఆలయంలో ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉండటంతో ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య ధనుర్మాస పూజలు ప్రారంభం కానున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు పెరుమాళ్ల సన్నిధిలో ప్రథమ పాశుర విన్నపం జగద్గురు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి అనుగ్రహ బాషణం ఉంటుందని ధర్మకర్తలు తెలిపారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి ఉత్తర ప్రవేశద్వారా భక్తులకు స్వామి దర్శనం, జనవరి 11న కుడారై ఉత్సవం, 12న అధ్యయన ఉత్సవం ప్రారంభం, 15న ఉదయం 10 గంటలకు గోదాకళ్యాణోత్సవం, 16న సాయంత్రం 7 గంటలకు అభిషేకం (నోము) తదితర పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ధనుర్మాస సందర్భంగా ఆలయంలో నిత్యం భక్తులకు అన్నప్రసాద వితరణ చేసేందుకు ధర్మకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎదులాబాద్ వాసులు తెల్లవారుజాము నుంచే ఆలయానికి వెళ్లి భక్తితో ప్రదక్షణలు చేసి స్వామి, అమ్మవారిని కొలుస్తారు.

ఎదులాబాద్‌లోని శ్రీగోదా రంగనాయకస్వామి ఆలయం

అంగరంగ వైభవంగా

అయ్యప్ప స్వామి సామూహిక మహాపడిపూజ

కొడంగల్,డిసెంబరు15,ప్రభాతవార్త: కొడంగల్ పట్టణ శివారు బండల ఎల్లమ్మ దేవాలయ సమీపంలో గల శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సన్నిధి అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమ్రోగింది. సోమవారం శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వాములు గురుస్వాములు ఉమా పతిగౌడ్, టి.గోపాల్, బుక్క విజయ్‌కుమార్‌ల అధ్వర్యంలో సామూహిక మహాపడి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. అయ్యప్ప స్వామికి వేద మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి అర్చక, అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం స్వామివారి మెట్ల పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామి నామకీర్తనలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. సామూహిక పడిపూజకు కొడంగల్ పరిసర గ్రామాల అయ్యప్ప స్వాములుతో తాండూర్, కోస్గీ, పరిగి తదితర ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, విష్ణువర్ధన్‌రెడ్డిలతో పాటు పట్టణ పురప్రముఖులు హాజరై స్వామివారి పూజల్లో పాల్గొ న్నారు. అనంతరం వివేకానంద వాకింగ్ టీం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, కానుకుర్తి నర్సిరెడ్డిలతో పాటు కొడంగల్ పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు.

కొడంగల్‌లో అయ్యప్ప స్వామి సామూహిక పడిపూజల్లో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

షాద్‌నగర్, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి తదితరులు మాజీ ఎంపిపి బెంది శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే గారు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ రెండేళ్ళ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని. మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా పల్లెల్లో గులాబీ పార్టీకి మంచి ఆదరణ లభించిందని అన్నారు. పార్టీలో చేరినవారికి శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ శ్రేయస్సుకోసం కృషిచేయాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో భవానిమాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, అమృత, కృపాద్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ యాదవ్, వెంకటేష్, లోకేష్, చెన్నయ్య, సీమ కుమార్, పిట్టల రాజు, శివ, పిట్టల శ్రీను, జంగం రాజేష్, సూర్య, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, రాకేష్, రంగయ్య, రమేష్, బోనెష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.

కండువా వేసి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి

..వినతులను చేపట్టిన చర్యలను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి

..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

..జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి అందిన 107ఫిర్యాదులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రజావాణిలో 107 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ విజ యేందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు అందించే ఫిర్యాదులు, వినతులను అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలన్నారు. వినతులను చేపట్టిన చర్యలపై ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే వాటిని క్లియర్ చేయాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రజావాణి ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా అధికారుల దృశ్యం

అభివృద్ధికి పట్టం కట్టారనడం శోచనీయం

కొడంగల్ రూరల్, డిసెంబరు 15 (ప్రభాతవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారనడం శోచనీయమని కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ కో కన్వీనర్ సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు, పవన్‌కుమార్ తదితరులు అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ అభివృద్ధిలో ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా..కొడంగల్ అభివృద్ధిలో కాలయాపన తగదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగే ఎన్నికలన్నారు. జేఏసీ రాజకీయ పార్టీ కాదని, కొడంగల్ అభివృద్ధి కోసం పోరాటం చేస్తుందన్నారు. అధికార పార్టీకి చెందిన కొందరూ కొడంగల్ అభివృద్ధి నిరోధకులుగా మారారని ఆరోపించారు. మెడికల్, వెటర్నరీ కళాశాలలు, గురుకులాలను కొడంగల్ నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తే మాట్లాడని నాయకులు పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారనడం శోచనీయం అన్నారు. కొడంగల్ అభివృద్ధిలో పార్టీని పక్కన పెట్టి కలిసి రావాలని, లేని పక్షంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు ఓ వైపు, ప్రజలు మరో వైపు బరిలో ఉంటూ పోటీకి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో జెఏసి నాయకులు మాసాని వెంకటయ్య, వెంకటేశ్, రవీంద్రచారి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు పని భారం తగ్గించాలి

..వేధింపులు ఆపాలి

..కలెక్టరేట్ వద్ద జరిగిన ఆశవర్కర్ల రిలే నిరహారదీక్ష

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త

ఆశవర్కర్లకు పని భారం తగ్గించాలని, వేధింపులు ఆపాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు రిలే నిరహారదీక్ష చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఆశవర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్ష..ధర్నా చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సిఐటియు నాయకులు ఎం.కిష్టప్ప, జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు ఉన్నికృష్ణన్‌లు మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో పనిచేస్తున్న ఆశవర్కర్లను ఆన్‌లైన్ పేరుమీద దుర్భాషలాడుతూ మానసికంగ వేధిస్తున్నారని, అధికారులు ఈ చర్యలు ఆపకపోతే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై డిఎంఅండ్‌హెచ్‌ఓ దృష్టికి కూడ తీసుకవెళ్లినట్లు తెలిపారు. అయినా సమస్యలు పరిష్కారం కావటం లేదని, దీంతో కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరహారదీక్ష చేయాలని, ఈ నెల 22న సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా చేయాలని యూనియన్ నిర్ణయించినట్లు తెలిపారు. అధికారులు మహిళలు అని కూడ చూడకుండ వేధిస్తే సిఐటియు చూసి ఊరుకోదని సంయమనం పాటిస్తున్నట్లు అవసరమైతే పోరాటాలు కూడ చేస్తామని హెచ్చరించారు. ఆన్‌లైన్ పనిమీద ఫోను, నెట్ రీచార్జి, శిక్షణ ఇవ్వకుండ పనిచేయమంటే ఎలా అని వారు ప్రశ్నించారు. బాలానగర్ మెడికల్ ఆఫీసర్ ఆశలకు 7మందికి జీతాలు ఇవ్వటం లేదని, వెట్టిచాకిరి చేయిస్తున్నారని వెంటనే ఇవ్వాలని లేకుంటే ఆందోళన చేపడుతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశావర్కర్లకు వేతనాలు ఇస్తుందని, దీన్ని మెడికల్ ఆఫీసర్లు ఆపటం ఏమిటని ప్రశ్నించారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి కల్యాణి, జిల్లా కోశాధికారి రాధా, నాయకులు లతా, జయప్రద, కవిత, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రిలే నిరాహారదీక్ష..ధర్నా చేసిన ఆశవర్కర్లు, పాల్గొన్న సిఐటియు నాయకుల దృశ్యం

పల్లెను గెలిచారు.. ప్రగతిని చూపించండి

..కొత్త సర్పంచులకు "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" దిశా నిర్దేశం

..కాంగ్రెస్ సర్పంచులు అంటే కష్టపడే వారని నిరూపించండి

..ఎమ్మెల్యేను కలిసిన కొందుర్గు, ఫరూక్ నగర్ మండలాల సర్పంచులు తదితర నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త కాంగ్రెస్ పార్టీకి ఉన్న గుర్తింపు కావచ్చు.. స్వతహాగా ప్రజల్లో మీకు ఉన్న ఆదరణ కావచ్చు.. పల్లెలను గెలిచారు.. ఇక భవిష్యత్తులో ప్రగతిని గెలవండి.. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి.. నిత్యం ప్రజల్లో ఉండండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సుమారు స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో కొందుర్గు మండలము తంగేడి పల్లి సర్పంచ్ చందన గోవర్ధన్ గౌడ్, వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ జంగయ్య, ఆగిరాల సర్పంచ్ ఏ. శేఖర్ రెడ్డి, వెంకిర్యాల సర్పంచ్ మోట్కూరి యాదమ్మ, ఫరూక్ నగర్ మండలం గిరాయి గుట్ట తండా సర్పంచ్ పాత్లావత్ కృష్ణవేణి స్థానిక ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. ఆయనకు పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలుపగా, ఎమ్మెల్యే కూడా వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచులు ఆదర్శవంతంగా గ్రామాల్లో పాలన చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడే మనస్తత్వాన్ని అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో అపజయం ఉండదని ఈ సందర్భంగా వారికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే పలు రహదారులు, వంతెనలు, భవనాలు గ్రామాలకు మంజూరు చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామపంచాయతీలకు సమృద్ధిగా నిధులు ఇచ్చి పల్లెలను అభివృద్ధి పథంలో నడపాలి అన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు. సర్పంచులు గ్రామాలకే పరిమితమై ఎప్పటికప్పుడు అక్కడి సమస్యలు తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, వార్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కూరగాయల సాగుపై శిక్షణా కార్యక్రమం

..ఇండో ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శిక్షణ

..ఉద్యాన శాఖ జాయింట్ డైరక్టర్ రామలక్ష్మి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 15, ప్రభాతవార్త

కూరగాయల పంటసాగులో మెళకువలు అనే అంశంపై మూడు రోజుల పాటు ఇండో ఇజ్రాయిల్ అగ్రికల్చర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉద్యానశాఖ జాయింట్ డైరక్టర్ రామలక్ష్మి తెలిపారు. సోమవారం మేడ్చల్ జిల్లా పరిధిలోని జీడిమెట్లలో ఉన్న రైతు శిక్షణ కేంద్రం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ వెజిటబుల్స్ అండ్ ఫ్లవర్ అనే కార్యక్రమంలో కూరగాయాల సాగు మెళకువలుపై ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ వాతావరణానికి అనువైనటువంటి వంగడాల పెంపకం, కూరగాయల నిలువల కాలాన్ని పెంచటానికి, పంట తరువాత తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులపై తెలంగాణ ప్రభుత్వం కూరగాయాల సాగు మెళకువలు అనే శిక్షణ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. కూరగాయల పెంపకంలో నిపుణులైన ఇజ్రాయిల్ ఎంబస్సీ అగ్రికల్చర్ అటాచ్ మాషావ్ ఉరిరాభిన్ స్టీన్, డ్యానిల్ హదాద్ ఎంబస్సీ ఆఫ్ ఇజ్రాయిల్, జిల్లా ఉద్యావన అధికారి శ్రీధర్, 12 రాష్ట్రాల నుంచి 40మంది ఉద్యానశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం కూరగాయ పంటలు, పూలు పండించే రైతులకు ఎంతో దోహదపడుతుందన్నారు. మట్టి రహిత కూరగాయల సాగుపై శిక్షణ ఇవ్వటంతో పాటు బిందుసేద్యం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తారని అన్నారు. పంట కోత, కూరగాయాలు ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పద్ధతుల గురించి ప్రతినిధులు సబ్బారావు, శేశ్‌నాథ్‌లు వివరించారు. కూరగాయలలో నులిపురుగుల నివారణకు తీసుకోవలసిన సూచనలు సలహాలు పిడి మాణిక్యరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అగ్రికల్చర్ పిడి బ్రహ్మదేవ్ మాట్లాడుతూ కూరగాయల అంటుకట్టుట సూత్రాలు, అభ్యాసం, కూరగాయల, పూల సాగులో చాలా రకాలు, వాటి ఉపయోగాల గురించి వివరించారు. డైరక్టర్ ఆఫ్ హార్టికల్చర్ యాస్మిన్‌భాషా, ఐఎఎస్ దృశ్యమాధ్యమ మీడియా ద్వారా వర్చువల్‌గ ఈ కార్యక్రమానికి విచ్చేసిన అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉద్యాన శాఖ జాయింట్ డైరక్టర్ రామలక్ష్మి, పాల్గొన్న ప్రతినిధుల దృశ్యం

ప్రజల మనసులు గెలిచిన పార్టీ బిఆర్ఎస్

నూతన సర్పంచులను అభినందిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

సర్పంచ్‌లు గ్రామఅభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి

సర్పంచ్ ఉప సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

షాద్‌నగర్, డిసెంబరు 15, ప్రభాతవార్త : నూతనంగా ఎన్నికైన సర్పం చులు గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ప్రజల మౌలిక సదుపాయాల ఏర్పాటులో ముందుండాలని, మీకు తోడుగా నాసహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలంలోని పలుగ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉమేం తాల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాసరెడ్డి, విశ్వనాథ్ పూర్ సర్పంచ్ శ్రీలత రాములు, ఉప సర్పంచ్ రాజ నరసింహారెడ్డి, టేకులపల్లి గ్రామ సర్పంచ్ పత్తి శ్రీశైలం, ఉప సర్పంచ్ తెలుగు నర్సమ్మ, బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అభివృద్ధిలో అండగా ఉంటాం

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

షాద్‌నగర్, డిసెంబరు 15, ప్రభాతవార్త : నూతనంగా గ్రామాలలో గెలిచిన సర్పంచులకు ప్రభుత్వ పరంగా అధికార పార్టీ పరంగా అండగా నిలబడతామని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిను కలిసిన కొందుర్గు మండలం తంగేడి పల్లి సర్పంచ్ చందన మరియు వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ మరియు ఆగిరాల సర్పంచ్, శేఖర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకొని మాజీ ఎమ్మెల్యేలు సన్మానించారు. సోమవారం శంషాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే నివా సంలో కలసిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, అనంతరం ఎన్నికైన సర్పంచ్‌లు సన్మానించాన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణరెడ్డి, గోవర్ధన్ గౌడ్, జంగయ్య రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ లు

షాద్‌నగర్ సింగిల్ విండో డైరెక్టర్ పదవికి రాజీనామా

చైర్మన్ బక్కన్నయాదవ్‌కు రాజీనామా పత్రాన్ని అందజేసిన సాంబ చెన్నకేశవులు

షాద్‌నగర్, డిసెంబరు 15, ప్రభాతవార్త : ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యుడుగా గెలిచి అనంతరం గ్రామ డిప్యూటీ సర్పంచుగా ఎంపికైన షాద్ నగర్ సింగిల్ విండో డైరెక్టర్ సాంబ చెన్నకేశవులు సోమవారం తన డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన సాంబ చెన్నకేశవులు తనకున్న మరో పదవిని రాజీనామా చేసి గ్రామ డిప్యూటీ సర్పంచ్ గా కొనసాగుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్‌కు కార్యాలయంలో కలిసి తన రాజీనామా పత్రాన్ని స్వయంగా అందజేశారు. గ్రామ పరిపాలన కోసం తనవంతు కృషిగా డిప్యూటీ సర్పంచ్ గా కొనసాగిపోతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బక్కన్న యాదవ్ ఉప సర్పంచ్ సాంబ చెన్నకేశవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలకమర్రి నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

రాజీనామాను అందజేస్తున్న చెన్నకేశవులు

పోటీ అభ్యరులు స్నేహపూర్వకంగా ఉండాలి

-డిసిపి నారాయణరెడ్డి

మాట్లాడుతున్న డిసిపి నారాయణరెడ్డి

రంగారెడ్డి అర్బన్, డిసెంబరు15, ప్రభాతవార్త: స్థానిక ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు